క్లుప్తంగా

టీకా కార్యక్రమం పరిశీలన



టీకా కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కేవీఎస్ పద్మావతి

పార్వతీపురం టౌన్: పట్టణంలోని కొత్త బెలగాం సచివాలయం పరిధిలో నిర్వహిస్తున్న టీకా కార్యక్రమాన్ని జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కేవీఎస్ పద్మావతి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు పీపీ యూనిట్ పరిధిలో గల ఇమ్యునైజేషన్ సెక్షన్‌ను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కమ్యూనిస్టు ఉద్యమానికి స్ఫూర్తి అచ్యుతానందన్



అచ్యుతానందన్ చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

పార్వతీపురం: కేరళ మాజీ ముఖ్యమంత్రి వీఎస్.అచ్యుతానందన్ కమ్యూనిస్టు ఉద్యమానికి ఎంతో స్ఫూర్తిదాయకమని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు అశోక్ అన్నారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని సుందరయ్య భవనంలో నిర్వహించిన అచ్యుతానందన్ సంతాప కార్యక్రమంలో ఆయన పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎనిమిది దశాబ్దాల కమ్యూనిస్టు ఉద్యమంలో అచ్యుతానందన్ కేరళ ఉద్యమానికి ఎంతో కీలకంగా వ్యవహరించారని కొనియాడారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కె.గంగునాయుడు, జి.వెంకటరమణ, రెడ్డి శ్రీదేవి, ఎం.తిరుపతిరావు, కె.రామస్వామి, బీవీ రమణ, బి.సూరిబాబు, ఎం.రమణ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గ్రామాల్లో ఆరోగ్య తనిఖీలు



గిరిజన గ్రామాల్లో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

పార్వతీపురం రూరల్: మండలంలోని పెద బొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పరిధిలో గల గిరిజన గ్రామాలు రావికోన, బట్టి వలస, రంగాలగూడ, చందలింగి గ్రామాల్లో వైద్యసిబ్బంది బుధవారం తనిఖీలు నిర్వహించారు. ప్రధానంగా ఐదుగురికి జ్వరాలు, ఆరుగురికి చర్మవ్యాధులు, నలుగురికి రక్తహీనతను గుర్తించి ఆయా గ్రామాల్లో వైద్యసేవలు అందించారు. అలాగే ఇతర సాధారణ వ్యాధులకు చికిత్సలు అందించినట్లు సిబ్బంది తెలిపారు. వర్షాకాలంలో జ్వరాలు, వాంతులు, విరోచనాలు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ ఈఓ టి.వెంకట్ నాయుడు, సూపర్‌వైజరల్ జి.శంకరరావు, జయలక్ష్మి, ఎంపీహెచ్ఏ కె.రమేష్, హరికృష్ణ, ఏఎన్ఎం వై.ఉష, సీహెచ్ఓ బి.ఊర్మిళ, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాళ్లు తేలిన కురుకూటి రోడ్డు



కురుకూటి రోడ్డుపై రాళ్లు

సాలూరు రూరల్: మండలంలోని కురుకూటి గ్రామానికి గత ప్రభుత్వంలో డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. అయితే గంగన్నదొరవలస కూడలి నుంచి దండిగాం వరకు డబుల్ రోడ్డు నిర్మాణం గత ప్రభుత్వ హయాంలోనే పూర్తి చేశారు. మిగిలిన దండిగాం నుంచి కురుకూటి వరకు రోడ్డు రాళ్లు తేలి గోతులు ఏర్పడడంతో వాహన చోదకులకు ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు రోడ్డు నిర్మాణం ఎప్పుడు చేస్తారోనని గ్రామానికి వచ్చిన కూటమి నాయకులను ప్రశ్నిస్తున్నారు. నిధులు సిద్ధంగా ఉన్నా పనులు ప్రారంభించకపోవడం కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

ఐటీఐలో మిగులు సీట్ల భర్తీకి కౌన్సెలింగ్

సాలూరు: పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో మిగులు సీట్ల భర్తీకి గురువారం, శుక్రవారం కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసచారి ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు ఫోన్ 8886789002, 9703508488, 9491816998 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

బాబు పాలనలో మోసం గ్యారంటీ

సీతానగరం:

ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ప్రజలకు మోసం గ్యారంటీగా ఉంటుందని, అది 1995లో ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడే రుజువైందని పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు ఆ పార్టీ శ్రేణులు బుధవారం సీతానగరంలో చేపట్టిన బాబు ష్యూరిటీ..మోసం గ్యారంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే జోగారావుకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు కాని పథకాలపై క్యూఆర్ కోడ్‌లో స్కాన్ చేసి ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. మహిళల్లో 18 నుంచి 50 సంవత్సరాలు వరకున్న వారికి నెలకు రూ 1500లు ఇస్తామని హామీ, తల్లికి వందనం, 50 సంవత్సరాలకే పింఛన్, ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని కూటమి సర్కారు ప్రజలకు నమ్మ బలికిందన్నారు. అధికారంలోకి వచ్చిన బాబు నాయకత్వంలో ప్రభుత్వంపై ప్రజలు, విద్యార్థులు విసుగుచెందుతున్నా ప్రజలకు సమాధానం చెప్పడానికి ముఖం చాటు పెట్టుకుని తిరుగుతున్నారన్నారు. జగనన్న పాలనకు, బాబు పాలనకు ఉన్న తేడాను ప్రజలు గుర్తించడంతో ఎప్పుడు ఎన్నికలు వస్తాయి? జగనన్నను ముఖ్యమంత్రిని చేద్దామని ఎదురు చూస్తున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కె రాధ, ఎంపీటీసీ జి.బుజ్జి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బి.జిట్టి రాజు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బి. శ్రీరాములు నాయుడు, ఎంపీపీ బి.రమణమ్మ, ఎస్.రామకృష్ణ, బి శంకరరావు, ఆర్వీ పార్థసారథి, బొన్నాడ శివకుమార్, బి.ముకుంద, వై గోపాల్, కాశీపేట, గెద్ద లుప్పి, బగ్గందొరవలస బీకే పురం, గుచ్చిమి ,సూరంపేట గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీకి వివిధ శాఖల ద్వారా సేవలందిస్తున్న జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

పార్వతీపురంలో..

పార్వతీపురం రూరల్: మోసపూరిత హామీలతో గద్దెనెక్కి ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం గురించి ప్రజలందరూ తెలుసుకోవాలని పార్వతీపురం పట్టణ వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా బుధవారం పార్వతీపురం మున్సిపాల్టీలో గల 6వ వార్డులో నాయకులు ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు మోసాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి వైస్‌చైర్మన్ కొండపల్లి రుక్మిణి, వివిధ వార్డుల కౌన్సిలర్‌లు సువ్వాడ లావణ్య, నిమ్మకాయల సుధీర్, నేతాజీ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సర్వేశెట్టి శ్రీనివాసరావు, మైనారిటీ సెల్ అధ్యక్షుడు షఫీ, నియోజకవర్గ వివిధ అనుబంధ విభాగాలు, రాష్ట్ర అనుబంధ విభాగాల కార్యదర్శులు గండి భాగ్యలక్ష్మి, డి.నాగరాజు, ముగడ జగన్ మోహన్ రావు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వార్డులో ప్రజలు పాల్గొన్నారు.



సీతానగరం: మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావుకు ఘనస్వాగతం పలుకుతున్న సర్పంచ్ రాధ, గ్రామ నాయకులు



పార్వతీపురం రూరల్: చినబొండపల్లిలో ఇంటింటికీ వంచన కరపత్రాన్ని అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బలిజిపేటలో..

బలిజిపేట: మండలకేంద్రంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ అవగాహన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి.మురళీకృష్ణ, జెడ్పీటీసీ ఎ.రవికుమార్, మండల ఉపాధ్యక్షుడు వి.సాయిరాం, మేధావుల సంఘం జిల్లా అధ్యక్షుడు పీఎస్ఆర్ నాయుడు, జిల్లా పార్టీ ప్రధానకార్యదర్శి టి.ప్రసాదరావు, సర్పంచ్‌లు విజయ, సుందరరావు, ఎంపీటీసీ పి.లత, పి.నారాయణరావు, జి.గంగయ్య, కె.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మండలంలో..

పార్వతీపురం రూరల్: కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు చేసిన మోసాలను ఇంటింటికీ తీసుకెళ్లి ప్రజల మధ్యలో నిలదీస్తామని పార్వతీపురం మండల వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. ఈ మేరకు బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని బుధవారం మండలంలోని చినబొండపల్లి గ్రామంలో నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు బొమ్మి రమేష్, మువ్వల సత్యం నాయుడు, బలగ నాగేశ్వరరావు, మజ్జి శేఖర్, బంక పల్లి వాసు, బడే రామారావు, ఊరిటి అప్పలనాయుడు, చింతల ప్రసాద్, చిన్నబొండపల్లి గ్రామ సర్పంచ్ గండి శంకరరావు, వైస్ ఎంపీపీ బంకురు రవికుమార్, వైస్ సర్పంచ్ పి.శ్రీను కార్యకర్తలు, గ్రామప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



పార్వతీపురం రూరల్: ఆరో వార్డులో బాబుష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ పట్టణ నాయకులు



బలిజిపేట: శివరాంపురంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం

సీతానగరం: అరకొరగా వర్షాలు కురుస్తున్న కారణంగా గ్రామాల్లో వస్తున్న సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బూర్జ ఆయుష్ వైద్యాధికారిణి డాక్టర తెర్లి హేమాక్షి అన్నారు. ఈ మేరకు కృష్ణారాయపురంలో బుధవారం డాక్టర్ హేమాక్షి ఉచితవైద్య శిబిరం నిర్వహించి జలుబు, దగ్గు జ్వరం , ఆయాసంతో కూడిన 100 మంది రోగులను తనిఖీ చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో వరిఉభాలు అవుతున్న నేపథ్యంలో దాహానికి కలుషిత నీరు తాగడం, వర్షానికి తడిసిపోవడంతో జ్వరాల బారిన పడుతున్నారన్నారు. ఎక్కడ జ్వరాలు వచ్చినా, ఇతర వ్యాధుల బారిన పడినా ఆయుర్వేద మందులతో వ్యాధులను నయం చేయనున్నట్లు తెలియజేశారు.



కృష్ణారాయపురంలో వైద్య సేఉవలందిస్తుపన్న డాక్టర్ టి.హేమాక్షి

సిబ్బంది సహకారంతో గ్రామాల్లో ఉచితవైద్యశిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని అదుకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక ఏఎన్ఎం, ఆశవర్కర్ పాల్గొన్నారు.

దోమల నివారణకు పారిశుధ్య పనులు

సీతానగరం: మండలంలోని గ్రామాల్లో దోమల నివారణే లక్ష్యంగా సర్పంచ్‌ల పర్యవేక్షణలో పూడిక తీత పనులు చేపట్టామని ఎంపీడీఓ ఎంఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు బక్కుపేటలో జరుగుతున్న పారిశుధ్యం, క్లోరినేషన్ పనులను ఎంపీడీఓ ఎంఎల్ ఎన్ ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీఓ కె.కుమారవర్మతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న కారణంగా వీధుల్లో బురదనీరు నిల్వ ఉండిపోవడం, కాలువల్లో వాడుక నీరు ఎక్కువగా నిల్వ ఉండి పోవడంతో దోమలకు కాలువలు నిలయంగా తయారయ్యాయన్నారు. దోమల వల్ల ప్రజలు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని, ముందు జాగ్రత్త చర్యగా వీధుల్లో పారిశుధ్య పనులు చేయించామని, వీధులు ఆరిపోయిన తరువాత దోమలు(ఎబెట్) నివారణ మందు పిచికారీ చేయించామన్నారు. ఈ సందర్భంగా గుచ్చిమి, మరిపివలస, జోగింపేట,పెదబోగిలి,కోట సీతారాంపురం, కాశీపేట, జానుమల్లువలస గ్రామాల్లో పారిశుధ్య పనులు పరిశీలించామని తెలిపారు. కార్యక్రమంలో ఆయాగ్రామాల సర్పంచ్‌లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



క్లాప్ మిత్రలకు సూచనలిస్తున్న ఎంపీడీఓ ప్రసాద్

మూడో రోజుకు చేరిన నిరసన దీక్షలు



నిరసన దీక్షలో గిరిజన సంఘం నాయకులు

పార్వతీపురం:

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో ఏఎన్ఎంలను నియమించాలని, గిరిజన సంక్షేమ శాఖమంత్రి సంధ్యారాణి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరుతూ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన దీక్షలు మూడో రోజుకు చేరాయి. ఈ మేరకు బుధవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో పాల్గొన్న గిరిజన సంక్షేమ సంఘ ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్‌కుమార్ మాట్లాడుతూ 'యోగా డే' కోసం వెచ్చించిన డబ్బుతో ఏఎన్ఎంలను నియమించి, పదేళ్లపాటు విద్యార్థులకు అవసరమైన వైద్యసేవలు అందించవచ్చన్నారు. సకాలంలో వైద్యం అందక గిరిజన విద్యార్థులు మృత్యువాత పడుతున్నా ఏఎన్ఎంలను నియమించడంలో అధికారులు, పాలకులు మీనమేషాలు లెక్కిస్తున్నారన్నారు. పాఠశాలలు, వసతి గహాలకు ఏఎన్ఎంలను నియమించేంతవరకు నిరసన దీక్షలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు చందు, శ్రీరంజని, రజని, గౌరీశ్వరి, స్వాతి, సృజన, శ్యామల చిన్నమ్మి, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డును పునఃప్రారంభించాలి

- ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్

పార్వతీపురంటౌన్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునఃప్రారంభిస్తామని, పెండింగ్ క్లెయిమ్‌లు పరిష్కారం చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి మరిచారని పార్వతీపురం మన్యం జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్ అన్నారు. ఈ మేరకు పార్వతీపురంలోని కార్యాలయంలో ఆయన బుధవారం మాట్లాడుతూ ఇటీవల సంక్షేమ బోర్డుకు చైర్మన్‌ను కూడా నియమించారని, అయితే క్లెయిమ్‌ల పరిష్కార ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదని, వెంటనే సంక్షేమ బోర్డుకు పాలక మండలిని ఏర్పాటు చేసి, బోర్డు పూర్తి స్థాయిలో పనిచేసేలా చూడాలని, పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్ లను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఆయనతో పాటు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సింహాద్రి దుర్గారావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్

ఆస్పత్రిలో పారిశుధ్య కార్మికులను నియమించాలి

పార్వతీపురం జిల్లా ఆస్పత్రిలో ప్రస్తుతం పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు సరిపోవడం లేదని వెంటనే మరికొంతమంది పారిశుధ్య కార్మికులను నియమించాల్సిన అవసరం ఉందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్ కోరారు. పార్వతీపురం జిల్లా ఆస్పత్రిలో రోజురోజుకు రోగుల సంఖ్య పెరగడంతో పారిశుధ్య కార్మికులను కూడా అంతే స్థాయిలో పెంచాల్సి ఉన్నప్పటికీ పెంచకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

చెరువు ఆక్రమణపై దర్యాప్తు చేపట్టాలి



ఆక్రమణకు గురవుతున్న వెంకటసాగరం చెరువు

మక్కువ: మండలంలోని శాంతేశ్వరం గ్రామం సమీపంలోని వెంకటసాగరం చెరువును ఓ రైతు ఆక్రమిస్తున్నందున, అధికారులు దర్యాప్తు చేపట్టాలని శాంతేశ్వరం గ్రామానికి చెందిన రైతు మరడాన శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు శ్రీనివాసరావు బుధవారం విలేకరులతో మాట్లాడుతూ వెంకటసాగరం చెరువు పరిధిలో గ్రామానికి చెందిన చాలా మంది రైతులు పంటపొలాలు సాగుచేస్తున్నారన్నారు. ఉపాధిహామీపథకం ద్వారా ఇటీవల చెరువుగట్టు ఎత్తుపెంచే పనులు చేపట్టారని, గ్రామానికి చెందిన ఓరైతు మూడురోజుల క్రితం చెరువుగట్టును జేసీబీ సహాయంతో, తవ్వి అక్రమణకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇంతవరకు స్పందించలేదని, అలాగే స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కు ఫిర్యాదుచేశానని రైతు శ్రీనివాసరావు తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి ఆక్రమణకు గురవుతున్న వెంకటసాగరం చెరువును పరిశీలించి, రైతులకు మేలుచేయాలని ఆయన కోరుతున్నారు.

మక్కువలో పారిశుద్ధ్యపనులు



సువర్ణముఖి నది ఒడ్డున రహదారిని జేసీబీతో శుభ్రం చేస్తున్న దృశ్యం



బీసీ కాలనీ సమీపంలో చెత్తను తొలగిస్తున్న దృశ్యం

మక్కువ: పారిశుధ్య పక్షోత్సవాల్లో భాగంగా మండలకేంద్రంలో సర్పంచ్ ఒంటి రామలక్ష్మి పర్యవేక్షణలో, ఈవో బి.శ్రీనివాస్ బుధవారం పారిశుధ్యపనులు జరిపించారు. స్థానిక కర్ణాలవీది, సువర్ణముఖినది ఒడ్డున, బీసీకాలనీ, చెముడు రహదారి వైపు, పేరుకుపోయిన చెత్తను జేసీబీ సహాయంతో తొలగించి, ట్రాక్టర్లతో డంపింగ్ చేయించారు. అలాగే ప్రధాన రహదారికి ఇరువైపులా కాలువలు లేకపోవడంతో, వర్షం కురిస్తే వరద నీరంతా రహదారిపై నుంచి ప్రవహిస్తుంది.

మురుగునీరు రహదారిపై ప్రవహించడంతో మండల ప్రజలు అవస్థలు పడుతున్నారు. సర్పంచ్ రామలక్ష్మి స్పందించి ప్రధాన రహదారి పక్కన తాత్కాలిక కాలువలు తీయించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



ప్రధానరహదారిని ఆనుకుని తాత్కాలిక కాలువ పనులు

దబ్బగెద్దలో వైద్యశిబిరం

- పరిశీలించిన డీఎంహెచ్ఓ భాస్కరరావు

మక్కువ: వర్షాకాలం కావడంతో, సీజనల్ వ్యాధులు వ్యాప్తిచెందే అవకాశమున్నందున వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్ఓ భాస్కరరావు ఆదేశించారు. ఈ మేరకు బుధవారం సాక్షిలో జ్వరాలతో బాధపడుతున్న దబ్బగెద్ద అన్న కథనం వెలువడంతో, గ్రామంలో శంబర పీహెచ్‌సీ వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరాన్ని డీఎంహెచ్ఓ భాస్కరరావు పరిశీలించారు. గ్రామంలో పర్యటించి జ్వరపీడితులు ఎంతమంది ఉన్నారో, ఫ్రైడే, డ్రైడే కార్యక్రమంలో భాగంగా తాగునీటి స్వచ్ఛత, పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దబ్బగెద్ద గ్రామంలో జ్వర నిర్ధారణ పరీక్షలు చేపట్టి, మందులు అందుబాటులో ఉంచాలని చెప్పారు. ప్రతిరోజు ఫీవర్ సర్వేచేపట్టి, నివేదిక అందించాలని వైద్యసిబ్బందిని ఆదేశించారు. సీజనల్ వ్యాదులపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం మక్కువ పీహెచ్‌సీని సందర్శించి రోగుల ఓపీ వివరాలు, మందుల నిల్వలను పరిశీలించారు. కార్యక్రమంలో డీపీఎంఓ రఘుకుమార్, జిల్లా మలేరియా అధికారి వై.మణి, వైద్యాధికారులు చంద్రశేఖర్, శివాజీ, ఏఎంఓ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



దబ్బగెద్ద గ్రామంలో పర్యటిస్తున్న డీఎంహెచ్ఓ భాస్కరరావు

రైతుకూలీ సంఘం నాయకుల ధర్నా

మక్కువ: ఉపాధిహామీ పథకం వేతనదారుల పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని రైతుకూలీసంఘం జిల్లా అధ్యక్షుడు ఊయక ముత్యాలు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట బుధవారం రైతుకూలీసంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాలు మాట్లాడుతూ వేతనదారులు చేపట్టిన పనులకు వారంరోజుల్లో వేతనాలు అందించాల్సి ఉన్నప్పటికీ, ఏడు నెలలు గడుస్తున్నా బిల్లులు అందని పరిస్థితి నెలకొందన్నారు. వందరోజులు పనులు కల్పిస్తామని, ప్రభుత్వాలు గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ, వాస్తవ పరిస్థితులను చూస్తే, 50రోజులు కూడా వేతనదారులకు పనులు కల్పించడం లేదని ఆరోపించారు. గిరిజన ప్రాంతాలను కరువు పీడిత ప్రాంతాలుగా గుర్తించి, 200రోజులు పనిదినాలు కల్పించాలని కోరారు. కేంద్రప్రభుత్వం బడ్జెట్‌లో ఉపాధి హామీపథకానికి తగినన్ని నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆర్‌సీఎస్ నాయకులు అసిరి, ప్రసాద్, చెంచు తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న రైతు కూలీసంఘం నాయకులు

ఆర్‌టీఐపై అవగాహన కలిగి ఉండాలి

పార్వతీపురం టౌన్: సమాచారహక్కుచట్టం(ఆర్‌టీఐ) పై అవగాహన కలిగి ఉండాలని జిల్లా సూక్ష్మ నీటి పారుదల శాఖ అధికారి వి.రాధాకృష్ణ తెలిపారు. ఈ మేరకు ఏపీఎంఐపీ ఉద్యాన అధికారి వారి కార్యాలయంలో బుధవారం ఉద్యాన అధికారులు, జిల్లా సూక్ష్మ నీటి పారుదల అధికారి కార్యాలయం సిబ్బందితో బుధవారం ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందించడంలో సమాచార హక్కు చట్టం దోహదపడుతుందన్నారు. సకాలంలో సమాచారం అందించే బాధ్యత, పారదర్శకత సమాచార హక్కు చట్టంతో సాధ్యమని తెలిపారు. ప్రజల పట్ల ప్రభుత్వ వ్యవస్థ బాధ్యతాయుతంగా పని చేయాల్సిన అవసరాన్ని ఆర్‌టీఐ కల్పిస్తుందన్నారు. సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు దోహదపడుతుందని అభిప్రాయ పడ్డారు. కార్యక్రమంలో ఉద్యాన అధికారి వై.క్రాంతి, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సూక్ష్మ నీటి పారుదల శాఖ అధికారి రాధాకృష్ణ